
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల భవనం ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ బతుకమ్మ నిర్వహించడం జరుగుతుందని గెజిటెడ్ అధికార వర్గం తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారిలు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారన్నారు.

## ప్రజావాణికి హాజరుకాని పలు శాఖల అధికారులు



**ధారూర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త** ప్రతి సోమవారం మండలాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుంది. కాని దారూర్‌లో సోమవారం ప్రజావాణి ఉదయం 10.30కి ప్రారంభంకాగా, 11.45 వరకు పస్తూనే ఉన్నారు. ప్రారంభం సమయంలో ఎమ్మార్వో సాజిదాబేగం, ఎంపిడివో నరసింహులు ఎంపివో షఫి ఉల్లాఖాన్ ఉండగా ఏపిఎం అంజయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతాబాయి ఆలస్యంగా హాజరయ్యారు. మిగతా పశు ఇతర వైద్య సిబ్బంది ఆయా శాఖ ఏఈలు ఫారెస్ట్ అధికారులు హాజరుకాలేదు. ప్రజావాణికి అధికారులు హాజరుకానిపట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజావాణికి అందరూ హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దరఖాస్తులు పెండింగ్ తగ్గించాలి

## అధికారులకు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు



దరఖాస్తులు తీసుకుంటున్న కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను కలెక్టర్ శశాంక, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ వివరాలను ఆన్‌లైన్‌లో పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ కలెక్టరేట్‌లో..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ)లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )సుధీర్‌లతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 115 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కల్టెకర్ లింగ్యానాయక్

### మేడ్చల్ కలెక్టరేట్‌లో..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 7, ప్రభాతవార్త** ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని, ప్రజావాణి ధరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి ప్రజావాణిలో 60 దరఖాస్తులు, వినతులు, ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వినతులపై చేపట్టిన చర్యలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డిఆర్‌ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న డిఆర్‌ఓ హరిప్రియ



అంబేద్కర్ చౌరస్తాలో విస్తరణ పనులపై అధికారులతో మాట్లాడుతున్న గౌతమ్

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### సిడిఎంఎ విపి గౌతమ్

**కొడంగల్, అక్టోబర్ 7ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని సీడీఎంఏ అధికారి వీపీ.గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి కొడంగల్ మున్సిపల్ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో విస్తరణ పనులు సత్వరమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో మినీస్టేడియం నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. అలాగే బండల ఎల్లమ్మ దేవాలయం నుంచి గాడిబాయి శివాలయం మీదుగా వెంకటేశ్వర దేవాలయం వరకు రహదారిని పరిశీలించి సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం పాతకొడంగల్ శివారులో గల గురుకుల పాఠశాలను పరిశీలించి సమీకృత గురుకులాల నిర్మాణాలకు స్థలాన్ని పరిశీలించారు. అలాగే కొడంగల్ పెద్ద చెర్వుకట్టను పరిశీలించి చెర్వుకట్ట సుందరీకరణకు చేపట్టాల్సిన పనులను పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణ శివారులో చేపడుతున్న డబుల్‌బెడ్ రూం ఇళ నిర్మాణాలను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలను చేపట్టి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో పేదలకు ఇండ్లు మంజూరీ జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సమీపంలోనే గల డంపింగ్‌యార్డ్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని లాహోటీ కాలనీలో గల మున్సిపల్ పార్కును పరిశీలించారు. అనంతరం ఆయా అభివృద్ధి పనులపై సంభందిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాదికారి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, ఇరిగేషన్ అధికారులు డీఈ కిరణ తదితరులు పాల్గొన్నారు.



గురుకుల్‌లో దుర్గామాతను దర్శించుకున్న ప్రీతిరెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

## ఘనంగా దేవీనవరాత్రి ఉత్సవాలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్ మైదానంలో దేవినవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండపంలో దుర్గామాతను ప్రతిష్టించి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మల్లారెడ్డి హెల్త్‌సిటీ డైరక్టర్ డాక్టర్ ప్రీతిరెడ్డి విచ్చేసి దుర్గామాతను దర్శించుకొని పూజలు చేయగా నిర్వహకులు ఆమెను శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా నిర్వహించిన దాండియా కార్యక్రమంలో ప్రీతిరెడ్డి పాల్గొని మహిళలను ఉత్సాహపరిచారు. మండపం ముందు ఆమె దాండియా ఆడుతూ సందడి చేశారు. అనంతరం బస్‌టెర్మినల్ సమీపంలో గోల్డెన్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామతను దర్శించుకొని పూజలు చేయగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డుసభ్యురాలు దేవరకొండ పద్మరాజాచారీ, శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి నిర్వహకులు కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, గోల్డెన్ యూత్ నిర్వహకులు రామాంజనేయులు, నాయకులు ఎం.ఎ.ఖలీల్‌అక్రమ్, సార మురళీగౌడ్, పల్లె విజయ్‌గౌడ్, వెంకటేశ్వర్లుచారీ, ఎండి.నజీర్, బబ్బురి శ్రీనివాస్‌గౌడ్, ఎండి.సిరాజ్, భానుక నవీన్, భవాని ధీక్షాపరులు పాల్గొన్నారు.

## రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** రైతులు ఇబ్బంది పడకుండా ఐకెపి కేంద్రాల ద్వారా వానాకాలం పంట వరిధ్యానంను కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా సరిహద్దు చెక్ పోస్టుల దగ్గర నిఘా పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని ఐకెపి 21, పిఎసిఎస్ 62, డిసిఎంఎస్ 22, ఎఫ్‌పిఓ 2, మొత్తం ఐకెపి 107 కేంద్రాల ద్వారా 100శాతం వరిధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లాలో రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజ కొనుగోలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికతో సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరగాలని ఆదేశించారు. జిల్లాలో ఒక లక్ష 30 వేల ఎకరాలలో వరి పంట సాగైనందున, లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నదని, గత యాసంగిలో ఏర్పాటు చేసినట్లుగానే ఐకెపి ద్వారా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మొత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం గ్రేడ్- రకం ధాన్యం క్వింటాళ్లకు రూ.2320, సాధారణ రకంనకు రూ.2300లు సన్న రకం ధాన్యాన్నికి అదనంగా 500 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పలిన్లు, గన్ని సంచులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్, సివి సప్లై అధికారి మోహన్ బాబు, డిఎం విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగా పాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

**షాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి మండపాలు విద్యుత్‌కాంతులతో అలంకరించారు. 5వ రోజు శ్రీమహాచండి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సామాన్యుడికి సైతం రెవెన్యూ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని, పదేళ్ల ప్రజల కష్టాలు, బాధలకు ముగింపు పలికేలా దేశానికి రోల్ మోడల్ తెలంగాణలో కొత్త రెవెన్యూ చట్టం తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం మా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డారో ఇందిరమ్మ రాజ్యంలో అలాంటిది రాకుండా అందరికి న్యాయం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రా బోయే కొద్ది రోజుల్లోనే రెవెన్యూలో మార్పు తెస్తామని గత ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. వాటిని పూడ్చుకుంటూ ప్రజలు ఇబ్బందులు పడొద్దన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇండ్లతో పాటు ఒక్కొ క్కటిగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు.



తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

దిరి తొందరపాటు నిర్ణయాలు ఉండబోవన్నా రు. సోమవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో రూ. 118.00 లక్షలతో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా కాటమయ్య కిట్స్, కళ్యాణ లక్ష్మీ చెక్కులు, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వంలో

### కల్వకుర్తి అభివృద్ధికి సహకరించండి

#### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్డీఓ కార్యాలయం, నాలుగు మండలాలకు రెగ్యులర్ సర్వేయర్, నియోజకవర్గ మండలాల విలేఖరులకు ఇళ్ల స్థలాలు, ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేస్తున్న చిన్నాకారు రైతులకు పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, పిసిసి సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఆర్డీఓ అనంతరెడ్డి, బోర్డు మెంబర్ బాలాజీసింగ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్, తహసిల్దార్ ముంతాజ్‌బేగం, ఆమనగల్లు తహసిల్దార్ లలిత, కడ్తాల్ మండల ప్రత్యేక అధికారిని సుజాత, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### మంత్రికి ఘనస్వాగతం

మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ శశాంక ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, చేగూరి వెంకటేష్, ఎర్రోళ్ల రాఘవేందర్, వేణు పంతులు, అద్దాల రాములు, బిక్యానాయక్, బిచ్యానాయక్, రామకృష్ణ, పోతుగంటి అశోక్, బాల్‌రాజ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే మల్లేష్‌గౌడ్, జహంగీర్ అలీ, జహంగీర్ బాబా, యాదగిరిరెడ్డి, లక్పతినాయక్, లక్ష్మయ్య, రామచంద్ర నాయక్, శంకర్, హీరానాయక్, చంధోజీ, జానీబాయ్, రాజేందర్, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జిగా అందె బాబయ్య



అందె బాబయ్యను సన్మానిస్తున్న బీజేపీ నేతలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 07) :** షాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్యను నియమించారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీలో కష్టపడే వారికి ఫలితం దక్కుతుందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు బీజేపీలో పదవులు వరిస్తాయన్నారు. నియోజకవర్గంలో భారీ ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. తన మీద విశ్వాసంతో సభ్యత్వ నమోదు ఇంచార్జి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహ్మా రెడ్డి, తదితరులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్మికులు, సీఐటీయు నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 7) :** పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లినట్లు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయక ులు జంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమ వారం కలెక్టరేట్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించి నట్లు పేర్కొన్నారు. గత మూడు నాలుగు నెలల నుండి పెండింగ్‌లో ఉన్నకార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 24 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్య, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అనంతరం సమస్యలతోకూడిన వినతి పత్రాన్ని జిల్లాకలెక్టర్ శశాంకకు అందజేసినట్లు పేర్కొన్నారు గ్రామ పంచాయతీ కార్మికులు చంద్రయ్య, బాలమణి, నరసమ్మ, పుష్పమ్మ, మైసయ్య, నర్సింలు, జంగయ్య, పద్మమ్మ, లక్ష్మమ్మ, జంగమ్మ, నరసింహ్మా, యాదమ్మ, మంజుల, ప్రమీల పాల్గొన్నారు.

# నీటి వనరుల ఆక్రమణలపై బక్కని ఆగ్రహం

## బొబ్బిలి చెరువు వార్త కథనంపై స్పందన

**షాద్‌నగర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** భవిష్యత్ తరాలకు ఉపయోగపడాల్సిన నీటి వనరులను ధ్వంసం చేసి మానవ మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్న చెరువు, కుంటలు, వాగులు, వంకల ఆక్రమణలు సభ్యసమాజానికి సిగ్గుచేటని, ఫరూఖ్‌నగర్ బొబ్బిలి చెరువు నీటి రంగాల ఆక్రమణలపై ఇంత బహిరంగంగా విధ్వసం చేస్తుంటే సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ప్రశ్నిస్తున్నారు. సోమవారం వార్త దినపత్రికలో ప్రచురించిన బొబ్బిలి చెరువుపై కుట్ర కథనంపై మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుతో పాటు సీపీఎం షాద్‌నగర్ సీనియర్ నాయకులు ఎన్. రాజు స్పందించారు. సోమవారం బొబ్బిలి చెరువు సాగునీటి వనరులైన పాటు కాల్వలు, సవుట వాగు ఆక్రమణలను పరిశీలించారు. వాగు మధ్యలో అక్రమ కట్టడాలు, విద్యుత్ దిమ్మెల ఏర్పాటు, డ్రెయిన్ సిమెంటు నిర్మాణాలు చూసి అవాక్కయ్యారు. ఇదెక్కడి చోద్యం అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత బహిరంగంగా సాగునీటి వనరుల విధ్వంసం జరుగుతుంటే సంబంధిత ఇరిగేషన్ అధికారులు ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఈ తతంగంపై పూర్తి విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేసి భావి తరాలకు నీటి వనరులను రక్షించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్ట పగలే ఇంత దాష్టీకాలు జరుగుతుంటే అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బొబ్బిలి చెరువు మనుగడ ప్రశ్నార్థకం చేసిన బింజుసారియా పరిశ్రమ, అదేవిధంగా సమన్వయ ఎర్త్ ధామం అనే వెంచర్ నిర్వాహకుల నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.



వాగులోకి డ్రెయినేజీ పైపులు వెళ్లే విధంగా నిర్మాణాలు

ఈ చర్యలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని సాగునీటి వనరులను కాపాడేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే, ఇతర అధికారులకు పిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చిన వార్త దినపత్రికను ఆయన అభినందించారు. అదేవిధంగా సీపీఎం నేత ఎన్.రాజు మాట్లాడుతూ ఇంత బరితెగించి మరీ నీటి వనరులను ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సవుట వాగును పరిరక్షించాలని, బొబ్బిలి చెరువు భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. న్యాయం జరగకపోతే పెద్దఎత్తున సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## వనదుర్గాదేవిగా భక్తులకు దర్శనం

**శామీర్‌పేట, అక్టోబరు 7, ప్రభాతవార్త** తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగ అమ్మవారు సోమవారం శ్రీవనదుర్గాదేవి మాతగ భక్తులకు దర్శనం ఇచ్చారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న శ్రీ గాయిత్రీ మహాక్షేత్రంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగ జరుగుతున్నాయి. అమ్మవారిని వనదుర్గాదేవిగా అలంకరించి భక్తులక అమ్మవారి దర్శనం కల్పించారు. మండల, మున్సిపాల్టీ, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి పాల్గొన్నారు. వేదపండితులు శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడ్చల్, సెప్టెంబర్ 7. ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర సత్యనారాయణ (70) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి పొలం వద్దకు నడుచుకుంటూ వెళుతున్న అతనిని గ్రామ సమీపంలో రోడ్డుపై వాహనం డీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన అతనిని మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి చికిత్స అందిస్తుండగానె అతను మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ ఆస్పత్రిలో గల మార్చురీకి తరలించారు. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంతా దసరా తర్వాతే ...!

-మూసీ నిర్వాసితుల తరలింపునకు బ్రేక్
-ఇప్పటికే 300కుటుంబాలు డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు తరలింపు
-మిగిలిన వారినిసైతం ఒప్పించే పనిలో అధికారులు
-నిర్వాసిత కుటుంబాలకు అన్నిరకాల సాయం చేసేలా చర్యలు





**హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త:** మూసీ ప్రక్షాళనపై వెనక్కి తగ్గేది లేదన్న సర్కార్ నిర్వాసితుల తరలింపు పనులకు తాత్కాలికంగా విరామమిచ్చింది. పునావాసం కింద బాధితులకు సమీపంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించి సుమారు 300 కుటుంబాలను అక్కడికి తరలించింది. ఇప్పటివరకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారినే తరలించిన సర్కార్ దసరా తర్వాత ప్రక్షాలనను మరింత వేగవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. కొన్నిచోట్ల ఖాళీచేసి వెళ్ళిపోయిన వారి ఇళ్లకు అధికారులు తాళాలు వేయగా మరికొన్ని చోట్ల కూలీల సాయంతో నేలమట్టం చేశారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఛాదర్‌ఘాట్ వద్ద ఉన్న శంకర్‌నగర్, రసూల్‌పురా, వినాయక వీధిలోని ఇళ్లు కూల్చేశారు. మలక్‌పేట్ ఎమ్మెల్యే బలాల చొరవతో అక్కడి బాధిత కుటుంబాలు చాలా వరకు ఇళ్లు ఖాళీచేయగా చంచల్‌గూడ సమీపంలోని పిల్లిగుడిల సముదాయంలో వారికి పక్కా ఇళ్లు కేటాయించారు. స్వచ్ఛందంగా ముందుకొస్తే రవాణా ఖర్చులు, ఇతర సౌకర్యాల కోసం తక్షణ సాయం కింద రూ.25వేలు అందిస్తున్నారు. బాధిత కుటుంబాలకు జీవనోపాధి సహా చిన్నారులకు సమీపంలోనే పాఠశాల, కళాశాల ల్లో ప్రవేశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది.

### దసరా వరకు అవకాశం..

రాజకీయంగా దుమారం పెరగడంతో మూసీనదిపరివాహక ప్రాంతాల్లో గందరగోళం నెలకొంది. రివర్‌బెడ్‌లో మార్క్‌చేసిన ఇళ్లలోని కుటుంబాలు ఖాళీ చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. రాజకీయంగా ఇది మరింత చర్చనీయాంశంగా మారడంతో ప్రస్తుతం తరలింపు ప్రక్రియను రెవెన్యూ అధికారులు తాత్కాలికంగా పక్కనపెట్టారు. బాధిత కుటుంబాల్లో ఎవరైనా నిరుపేదలు స్వచ్ఛందంగా ముందుకొసేనత వారికి అనుకూలంగా ఉండే ప్రదేశాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వేచిచూసే ధోరణిలో ఉన్న వాళ్లతో రెవెన్యూ సిబ్బంది మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. అందులో కొందరు సమయం కోరగా దసరా వరకు అవకాశం ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. దసరా తర్వాత మూడుజిల్లాల పరిధిలోని రివర్‌బెడ్‌లోని కుటుంబాలను ఖచ్చితంగా ఖాళీ చేసి ఆనివాసాలు కూల్చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

### అన్నిరకాల సాయం చేశాకే..

తొలిదశలో రివర్‌బెడ్‌లోని 2వేలకుపైగా నిర్వాసితులను గుర్తించగా ఇప్పటివరకు 300కుటుంబాలు మాత్రమే ఖాళీ చేశాయి. మోహదీపట్నం, లంగర్‌హౌజ్, బహదూర్‌పురాలో స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో రెవెన్యూ అధికారులు అక్కడి ఇళ్లకు మార్కు చేయకుండా వదిలేశారు. స్థానిక ఎమ్మెల్యేతో సంప్రదింపుల చేసి బాధిత కుటుంబాలకు నచ్చజెప్పే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. వారిని ఒప్పించి పునరావాసం కింద అన్ని రకాల సాయం చేశాకే ఆకుటుంబాలను ఖాళీ చేయించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిదశలో అనుకున్న ప్రణాళిక పక్కాగా అమలు చేసి రివర్‌బెడ్‌లోని భూములను స్వాధీనం చేసుకుని ప్రక్షాళనను మరింత ముందుకు తీసుకెళ్ళాలని భావిస్తుంది.

## కాలనీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలి : ఎమ్మెల్యే గాంధీ

**వివేకానందనగర్ కాలనీ, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

కాలనీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని రాంకి పెరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌక ర్యార్థం రాంకీ పెరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మా ణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వర లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొచేనచ విధంగా కృషి చేస్తామని తెలిఎపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంక టేష్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ఇబ్రహీం, ఉమామహేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, రాజేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రోత్సవాల్లో శ్రీ లలితాదేవిగా అమ్మవారు

**నాంపల్లి, అక్టోబరు 7 ప్రభాతవార్త :** తొమ్మిదిరోజులపాటు నేత్రపర్వంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా ఏడవవరోజు సోమవారం శ్రీపార్వతీదేవి అమ్మవారు శ్రీ లలితాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి వేదమంత్రోచ్ఛారణల మధ్య అర్చకస్వాములు లక్షపుష్పార్చన కావించారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలో గాంధీ నగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న మహాన్విత శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయంలో ఈ నెల 12 శనివారం వరకు శరన్న వరాత్రోత్స వాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు, ప్రతీరోజూ ఉదయం 5గంటల నుండి అమ్మవారి అభిషేకము; ఉదయం 9గంటలకు అమ్మవారి అలంకార దర్శనము; ఉదయం 10లకు అమ్మవారి హవనము, లఘు పూర్ణాహుతి, మహానివేదన; మధ్యాహ్నం 12గంటలకు మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ; రాత్రి 6.30గంటల నుండి శ్రీ లలితా సహస్రనామార్చన, నివేదన, మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ ఉంటుందని, 8వరోజు మంగళవారం శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంతో అమ్మవారు దర్శనమిస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లక్ష్మారెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ వర్సెస్ ఎంఐఎం

- సిసి రోడ్డు విషయంలో ఘర్షణ - హుమాయూన్ నగర్ పిఎస్ పరిధిలో హైటెన్షన్
- ఇరువర్గాల బాహాబాహి - పిడుగుద్దులు, రాళ్ళురువ్వుకున్న వైనం - నానాతంటాలు పడ్డ పోలీసులు





కాంగ్రెస్, ఎంఐఎం నేతల బాహాబాహి, ఘర్షణలో ఎమ్మెల్యే మాజిద్ హుసేన్, ఫిరోజ్‌ఖాన్,

**మెహిదీపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ, మజ్లిస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాల నేతలు ఒకరినొకరు దూషించుకుంటూ పిడుగుద్దులు గుద్దుకున్నారు. ఒకరిపై ఒకరు రాళ్ళురువ్వుకోవడం, పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో బ్యాంక్ కాలనీలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెలితే హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో గత కొద్ది రోజులుగా సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఫిరోజ్‌ఖాన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో పనులు జరుగుతున్న ప్రదేశానికి ఫిరోజ్‌ఖాన్ తన అనుచరవర్గంతో చేరుకొని పనులను పరిశీలిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక మజ్లిస్ పార్టీ నాయకులు ఫిరోజ్‌ఖాన్‌ను అడ్డుకోవడంతో పాటు ఎంఐఎం జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం ఫిరోజ్‌ఖాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఆసిఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల నేతలను సముదాయించి ఫిరోజ్‌ఖాన్‌తో పాటు కాంగ్రెస్ నేతలను అక్కడి నుంచి పక్కకు పంపించారు. కాగా స్థానిక మజ్లిస్ పార్టీ నేతలు ఫిరోజ్‌ఖాన్ వచ్చిన విషయం నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుసేన్‌కు సమాచారం అందించడంతో హుటాహుటిన మాజిద్ హుసేన్ అక్కడికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడికి దిగారు. పోలీసులు ఎంతచెప్పినా వినకుండా పిడుగుద్దులు గుద్దడంతో పాటు రాళ్ళురువ్వారు. దీంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్లురువ్వడంతో కాలనీ అంతా హైటెన్షన్ నెలకొంది. ఇన్‌స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు, ఆసిఫ్‌నగర్ ఏసీపీ ఇరువర్గాల నేతలను సముదాయించి అక్కడినుంచి పంపించారు. సంఘటనపై ఇరువర్గాల నేతలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం.

### నానాతంటాలు పడ్డ పోలీసులు.

కాంగ్రెస్, మజ్లిస్ పార్టీ నేతలు గొడవకు దిగడంతో పోలీసులు వారిని సముదాయించేందుకు నానా తంటాలు పడాల్సి వచ్చింది. ఫిరోజ్‌ఖాన్, ఎమ్మెల్యే మాజిద్ హుసేన్‌లు బాహాబాహిగా తమ వర్గంతో దాడులకు దిగడంతో ఒక వర్గం నేతలను సముదాయిస్తే మరొక వర్గం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీపీ కిషన్ కుమార్ ఫిరోజ్‌ఖాన్‌కు నచ్చజెప్పి అక్కడినుంచి పంపించడంతో ఎంఐఎం నేతలు శాంతించారు. ఎమ్మెల్యే మాజిద్ హుసేన్ తన వర్గంతో ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ ముందుకు వచ్చి పెద్ద నినాదలు చేసి అక్కడినుంచి వెల్లిపోయారు. విషయం తెలుసుకున్న సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని గొడవకు గల కారణాలపై ఆరాతీశారు.

## ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలి

### -జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి

**హైదరాదాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నగరం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలనుంచి కమిషనర్ విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా ఆర్జీలను తీసుకుని సంబంధిత అధికారులు అందజేశారు. ఈసందర్భంగా అమ్రపాలి మాట్లాడుతూ ప్రజావాణిలో 90 విజ్ఞప్తులు వచ్చాయని జిహెచ్‌ఎంసి పరిధిలోని ఆరుజోన్లలో 49 ఆర్జీలు వచ్చాయని తెలిపారు. టౌన్‌ప్లానింగ్ 22, హౌసింగ్ 59,టాన్స్ విభాగం 5,ఐటీ సెక్షన్ ,హెల్త్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్, మూసాపేట్ డిప్యూటీ కమిషనర్లకు సంబంధించి ఒకొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయని తెలిపారు.



ప్రజావాణిలో ఆర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్ అమ్రపాలి

## స్త్రీసాధికారతకు ప్రతీక బతుకమ్మ పండుగ

### -కనువిందు బతుకమ్మ సంబురాల్లో యువ కళోత్సవం

**రవీంద్రభారతి, అక్టోబరు 7 ప్రభాతవార్త :** బతుకమ్మ పండుగంటే కేవలం పూలు పేర్చడం, ఆట పాటలతో మహిళలు 9రోజులపాటు చేసుకునే వేడుక మాత్రమే కాదు, ఇందులో వేదాంత భావనా ఇమిడి ఉందన్న తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల ముఖ్యకార్యదర్శి ఎ.వాణీప్రసాద్ ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, స్త్రీ సాధికారతకు ప్రతీకగా అంతర్భాగమైందని అన్నారు. రవీంద్రభారతి ప్రాంగణం బతుకమ్మ వేడుకలకు బహిరంగ కళావేదికగా రూపొంది నగరవ్యాప్తంగా మహిళలు, బాలికలు, యువతులు ఎంతో ఆనందోత్సాహాలతో ప్రభుత్వ ఏర్పాట్ల మధ్య జరుపుకోవడం ప్రత్యేకతను సంతరించుకొందని, తీర్చిదిద్దిన రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణను ఎంతగానో అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా 9రోజుల పాటు నేత్రపర్వంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలు-2024లో భాగంగా సోమవారం నుండి బుధవారం వరకు సంగీత, నృత్య, నాటక ప్రదర్శనలతో 3రోజులపాటు అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుంజాల నేతృత్వంలో, డా. మామిడి హరికృష్ణ పర్యవేక్షణలో జరుగుతున్న యువ కళోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర యువజన, పర్యాటక, సాంస్కృతికశాఖల ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎ.వాణీప్రసాద్, డా. ప్రసన్న గొగోయ్, డైరెక్టర్ నార్త్ ఈస్ట్ జోన్ కల్చరల్ సెంటర్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ తదితరులతో కలిపి జ్యోతిప్రకాసనంచేసి యువ కళోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. పువ్వులు ఎన్నో సందర్భాల్లో మరెన్నో విధాలుగా ఉపయోగపడుతూ, ప్రతీకార్యంలో తమ ఉనికి, ప్రత్యేకతను చాటుకొంటూనే ఉంటాయని డా. ప్రసన్న గొగోయ్ అన్నారు. ఇలాంటి పూలు తెలంగాణ ఆధ్యాత్మిక, సంస్కృతికలో ప్రత్యేకతను సంతరించుకోవడం, సమైక్యతకు ప్రతిరూపంగా నిలువడం విశేషమన్నారు. ఈనాటి సంగీత యువకళోత్స వంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత రాఘవచారి, శేషాచారి (హైదరాబాద్ బ్రదర్స్); హరిప్రియ, లలిత (హైదరాబాద్ సిస్టర్స్); శేషులత; డా. రమాప్రభ శిష్యబృందాలచే కర్ణాటక సంగీతం; శ్వేత, వి.దయాసాగర్, హేమంగి భగత్‌నేనెలచే హిందుస్థానీ సంగీతం; బాలగంధర్వ కోమాండూరి రామాచారి, శిష్య బృందంచే భక్తిసంగీతం ప్రదర్శనలు ఆహుతులకు వీనులవిందు గావించి మంత్రముగ్ధులను చేసి సంగీతలోకంలో విహరింపజేశాయి.



జ్యోతిప్రకాసనంచేసి యువకళోత్స వాన్ని ప్రారంభించిన వాణీప్రసాద్, ప్రసన్నగొగోయ్, మామిడిహరికృష్ణ, అలేఖ్యపుంజాల తదితర అతిథులు

## మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు చట్టబద్ధమైన పని పద్ధతులను కల్పించాలి

### -కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా




కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌కు వినతిపత్రాన్ని సమర్పించిన దృశ్యం

**చిక్కడపల్లి, అక్టోబరు 7 ప్రభాతవార్త:**

మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు చట్టబద్ధమైన పని పద్ధతులను కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌ఎంఆర్‌ఏఐ) పిలుపు మేరకు తెలంగాణ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది. గత నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. చట్టవ్యతిరేక చర్యలను సహించేది లేదని, అటువంటి యాజమాన్యాలను శిక్షించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియు జాతీయ కార్యదర్శి కరిమలన్, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, ఎఫ్‌ఎంఆర్‌ఏఐ సంయుక్త ప్రధాన కార్యదర్శి కె.సునీల్‌కుమార్, టిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.భానుకిరణ్, సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు ఐ.రాజ్‌భట్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో వందలాది మంది మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్మిక శాఖ అదనపు కమిషన్ డాక్టర్ ఇ.గంగాధర్ ద్వారా కేంద్ర కార్మిక శాఖ మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు. 10న రాష్ట్ర గవర్నర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పిస్తామన్నారు. మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్‌లకు చట్టబద్ధమైన పనిపద్ధతులను కల్పించాలని, చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలను శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వం నూతంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన సిసిరోడ్డు తొలగింపు



జేసిబితో సిసిరోడ్డును తొలగిస్తున్న దృశ్యం

**దుండిగల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** ఓ రియల్ సంస్థ తమ ప్రయోజనాల కోసం ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న సిసిరోడ్డును సోమవారం అధికారులు తొలగించారు. వివరాల్లోకి వెళితే గండిమైసమ్మ దుండిగల్ మండలం, దొమ్మరపోచంపల్లి, భౌరంపేట సరిహద్దులలోని సర్వేనంబర్లలో స్థలాలను కొనుగోలు చేసిన త్రిపుర ల్యాండ్‌మార్క్ రియల్‌సంస్థ హెచ్‌ఎండిఏ అనుమతులతో ఇండిపెండెంట్ ఇళ్ళ నిర్మాణం చేపట్టింది. అయితే సదరు సంస్థకు అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో దొమ్మరపోచంపల్లి సర్వేనంబర్ 200/లోని ప్రభుత్వ స్థలం, శ్మశానవాటిక, పదగసముద్రం చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమిస్తూ 40ఫీట్ల వెడల్పుతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకొని అధికారులు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన మున్సిపల్, రెవిన్యూ అధికా రులు అక్రమంగా రోడ్డు నిర్మిస్తున్నట్లు గుర్తించి జెసిబి సహాయంతో తొలగించారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు

### -ఎసిపి హరిప్రసాద్

**పంజగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

దసరా నవరాత్రి ఉత్స వాలలో భాగంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి భక్తులు రోజు రోజుకు పోటెత్తుతున్నారు. దీంతో ట్రాఫికన సమస్య ఏర్పడి భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.దీనిని గమనించిన పశ్చిమ మండలం ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ నేతృత్వంలోని ట్రాఫిక్ సిబ్బంది సోమవారం ఆయా ప్రాంతాలను పరిశీలించి ఎక్కడెక్కడ సమస్యలు ఎదురవుతున్నాయో స్వయంగా పరిశీలించారు. ముందుగా దేవాలయంలో పార్కింగ్ విషయంలో ఆరాతీయడమే కాకుండా పార్కింగ్ ఫీజు విషయంలో భక్తుల నుండి వస్తున్న ఆరోపణల విషయమై ఆరా తీశారు.రానున్న రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండడంతో ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయమై ఏసీపీ హరిప్రసాద్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ముందుగా భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేవిధంగా చేయాలంటే వారివారి వాహనాలు క్రమపద్ధతిలో రాకపోకలు సాగించడంతో పాటు పార్కింగ్‌కు కూడా తగిన ప్లేస్ చూపించాలని, దీనికి అనుగుణంగా కూడా పరిశీలన చేపట్టారు. రానున్న ఐదు రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లో భక్తులు ట్రాఫిక్ చిక్కుల్లో పడకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కొన్నిచోట్ల బారికేడ్లను తొలగించి మరీ భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని స్థానిక ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు.

## లారీ ఢీ...బైక్‌పై వెళ్తున్న ఇద్దరు మృతి

**సరూర్‌నగర్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

వెనుక నుండి లారీ ఢీకొట్టడం తో మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తితో పాటు లిఫ్ట్ అడిగి వెనుక కూరొ ్చని వెళ్తున్న మరో వ్యక్తి దుర్మ రణం పాలయ్యారు. ఈ విషాదకర సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పె క్టర్ కీసర నాగరాజు కథనం ప్రకా రం సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మీర్‌పేట్ టికెఆర్ కాలేజీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న నందనవనం నివాసి అన్నోజు శ్రవణ్‌కుమార్ చారి (40) విధులు ముగించుకొని సోమవారం ఉదయం ఇంటికి వెళ్ళ డానికి మెయిన్ రోడ్డుకు వచ్చి అదే సమయంలో అక్కడి నుండి బైక్‌పై (టిఎస్ 13 ఇపి 2564) వెళ్తున్న ఉప్పల్ ఫీర్జాదిగూడలోని టిజి ఆర్‌టిసి జోనల్ వర్క్ షాపు లో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీ ర్‌గా పని చేస్తున్న వైజాగ్‌కు చెందిన మదీనా బాష ((42)ను లిఫ్ట్ అడిగాడు. అనంతరం ఇద్దరూ నందనవనం వైపు వెళ్తుండగా అదే సమయంలో వెనుక నుండి వేగంగా వచ్చిన లారీ (నెంబర్ ఎపి 20 టిపి 1299) ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెం దారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చు రీకి తరలించి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## టిఫిన్ సెంటర్ యజమానికి జైలు శిక్ష

**పంజగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

రాత్రి సమయాలలో ని బంధనలకు విరుద్ధంగా టిఫిన్ సెంటర్ నడుపుతున్న వ్యక్తిని పంజగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. వివరాల ప్రకారం పంజగుట్ట చౌరస్తాలోనిక్లాసిక్ టిఫిన్ సెంటర్ యజమాని అనుమతించిన సమయంఅయిపోయిన తర్వాత కూడా టిఫిన్ సెంటర్ నడుపుచున్నాడు. ఈ విషయమై పోలీసులు ముందుగా హెచ్చరించినా అదేవిధంగా రాత్రి సమయాలలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించసాగాడు. దీంతో టిఫిన్ సెంటర్ యజమాని అబ్దుల్ మోసబ్ బాబా ను పంజగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. న్యాయస్థానం అతనికి రెండు రోజుల జైలు శిక్ష విధించింది.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### -సిఐటియూ జాతీయ కార్యదర్శి ఆర్.కరుమలయన్

**ధర్నాచౌక్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి ఆర్.కరుమలయన్ డిమాండ్ చేశారు. సోమవారం ధర్నాచౌక్‌లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, ఆలిండదియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ, తెలంగాణ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై కరుమలయన్ మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా సమస్యల పరిష్కారానికై ఉద్యమించి, పోరాటాలు చేసి, డిమాండ్ల సాధనతోపాటు వారి న్యాయమైన హక్కులు సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ పీఎఫ్ ట్రస్టులకు సకాలంలో యాజమాన్యాలు చెల్లించకుంటే ఫైన్ ఒక శాతానికి తగ్గించిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, పీఎఫ్ ట్రస్టులకు బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను వెంటనే నియమించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హయ్యర్ పెన్షన్‌కు గతంలో డబ్బులు చెల్లించి, తిరస్కరించబడిన ఏపీకి చెందిన 8,934, మంది తెలంగాణాకు చెందిన 7,373 మంది ఆర్టీసీ కార్మికులకు వడ్డీతో సహా చెల్లించటంతో పాటు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ రాష్ట్ర కార్యదర్శి పి.భూపాల్, ఎస్‌డబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రావు, నాయకులు అయ్యప్పరెడ్డి, రవీందర్‌రెడ్డితో పాటు ఇరు తెలుగు రాష్ట్రాల ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.




ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న సీఐటియూ జాతీయ కార్యదర్శి ఆర్.కరుమలయన్

## భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య..

**పంజగుట్ట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రహ్మత్‌నగర్ నివాసి నరేష్ సుతారి పని చేస్తుంటాడు. గత మూడేళ్ళ క్రితం లత అనే యువతితో వివాహం జరిగింది.వారికి ఏడాదిన్నర కుమారుడు ఉన్నాడు. నరేష్ తరచుగా మద్యం సేవించి ఇంటిలో గొడవ పడుతుండడంతో ఉప్పుగూడలో ఉంటున్న వారి పుట్టింటికి భార్య వెళ్ళి పోయింది. నరష్ బావమరిది విషయం తెలుసుకుందామని ఇంటికివచ్చి తలుపు తట్టాడు. ఎంతకీ తలుపులు తీయకపోవడంతో కిటికీలోంచి చూడగా చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించాడు. వెంటనే బావమరిది వీరేష్ స్థానికుల సహకారంతో తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్ళి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నట్లు గమనించారు. వెంటనే ఈ విషయమై వీరేష్ మధురానగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మధురానగర్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# షాద్‌నగర్ బస్టాండ్‌లో భారీ చోరీ

**రెండు తులాల బంగారం, 28 వేల నగదు దొంగతనం**
**షాద్‌నగర్ బస్టాండులో అధికారుల ఉదాసీనత**
**బస్టాండ్ ఆవరణలో పనిచేయని సీసీ కెమెరాలు**
**ఆర్టీసీ బస్టాండ్ దుస్థితిపై మేనేజర్‌కు బాధితులు లేఖ**

**షాద్‌నగర్, (ప్రభాతవార్త), (అక్టోబరు 07) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బస్ స్టేషన్‌లో భారీ చోరీ జరిగింది. ఓ మహిళా ప్రయాణీకురాలు వద్ద నుంచి గుర్తు తెలియని దొంగలు ఆమె పర్సును అపహరించారు. అందులో రెండు తులాల బంగారంతో పాటు 28 వేల రూపాయల నగదు తస్కరించారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ సంఘటనపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అటు పోలీసులకు, ఇటు డిపో అధికారుల ఉదాసీనతపై ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..కేశంపేట మండలం చింతకొండపల్లి గ్రామానికి చెందిన ఆనెమోని కృష్ణ సోదరి అలివేలు ఆవ తేదీన మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి మూడు గంటల మధ్య బస్టాండ్‌లో జడ్చర్ల బస్సు ఎక్కుతుండగా వెళ్లారు. అక్కడ అదే సమయంలో గుర్తు తెలియని దొంగలు అలివేలుకు సంబంధించిన పర్సును కొట్టేశారు. అందులో దాచుకున్న రెండు తులాల బంగారం, 28 వేల రూపాయల నగదు అపహరణకు గురైనట్లు బాధిరాలి సోదరుడు ఆనెమోని కృష్ణ అటు డిపో మేనేజర్‌కు, ఇటు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయం బాధితుడు కృష్ణ సోమవారం డిపో మేనేజర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేయడం ద్వారా సంఘటన వెలుగు చూసింది. స్థానిక బీజేపీనాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి డిపో మేనేజర్‌ను కలిశారు. లిఖితపూర్వకంగా తమకు ఎదురైన చోరీ సంఘటన గురించి లేఖను అందజేశారు. బస్టాండ్‌లో గత ఐదు రోజులుగా సీసీకెమెరాలు పనిచేయకపోవడం, నిఘా వ్యవస్థ పటిష్టంగా లేకపోవడం, బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో సెక్యూరిటీ సిబ్బంది బస్టాండ్ ఆవరణలో లేకపోవడం లాంటి ముఖ్యమైన మూడు విషయాలను లేఖలో ప్రస్తావించారు. ఎంతో మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని వారికి రక్షణ లేకపోతే ఏం లాభమని బాధితుడు కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభాత వార్త ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున మహిళల బంగారం, నగదు దోచుకోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. రోజుకు ఎన్ని చోరీలు జరుగుతున్నాయి, అసలు ఇంత చాకచక్యంగా మహిళల వద్ద నుండి జేబుదొంగలు ఇలా వ్యవహరిస్తుంటే పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది ఎందుకు తక్షణ చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తన సోదరి అలివేలుకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదనే ఉద్దేశంతోనే డిపో మేనేజర్‌కు సీసీ కెమెరాల పనితీరుపై లేఖ అందజేసినట్లు తెలిపారు. పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు కృష్ణ తెలిపారు.



డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితులు, బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి

**దసరా పండగను దృష్టిలో పెట్టుకొని షాద్‌నగర్ బస్టాండ్‌లో సెక్యూరిటీ పెంచండి**

షాద్‌నగర్ బస్టాండ్‌లో జేబుదొంగల నుండి ప్రజలను కాపాడాలని డిపో మేనేజర్‌ను కోరినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ బస్టాండ్‌లో జరిగిన చోరీ సంఘటనలో భాగంగా చింతకుంటపల్లి గ్రామానికి చెందిన ఆనెమోని కృష్ణ సోదరి అలివేలు బస్సు ఎక్కే సమయంలో జేబు దొంగలు ఆమె పర్సు కొట్టేయడం పట్ల ఆందోళన వ్యక్తంచేశారు. 28 వేల రూపాయల నగదు, రెండు తులాల బంగారం చోరీకి గురికావడం జరిగిందని, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, బస్టాండ్‌లో ఉన్న ఏ ఒక్క సీసీ కెమెరా పనిచేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వచ్చేది దసరా పండగ కాబట్టి ప్రయాణీకులతో షాద్‌నగర్ బస్టాండ్ చాలా రద్దీగా ఉంటుందని కాబట్టి సెక్యూరిటీని పెంచాలని, సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌ను కోరినట్లు తెలిపారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో గత వారం రోజుల క్రితం గ్రామానికి చెందిన పిట్టకుంట్ల జంగయ్య మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసు కరుణాకర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు సోమవారం 5500 రూపాయలు ఐదు కిలోల మంచినూనె 50 కిలోల బియ్యాన్ని ఇవ్వడ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య సి వెంకట్‌రెడ్డి లాలామోని చంద్రయ్య రాఘవేందర్ గుత్తిశేఖర్ నర్సింహారెడ్డి నిరంజన్ రాంరెడ్డి భాషమోని శేఖర్ మల్ల బిక్షపతి కందన శివయ్య శ్రీనివాస్ రెడ్డి మహలింగ శంబుల శేఖర్ శ్రీను అంతరం ఆంజనేయులు రాములు అల్లల కృష్ణ మల్లయ్య నాగిళ్ల యాదయ్య శేఖర్ బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన నరహరి




**కేశంపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త** కేశంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతన సిఐగా నరహరి సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. కేశంపేట ఎస్ఐ రాజకుమార్ నూతన సిఐకి పూల బొకే అందిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐ నరహరి మాట్లాడుతూ శాంతిభద్రతలే లక్ష్యంగా పని చేస్తామని అందుకు అందరి సహకారాలు ఉండాలని ఆయన అన్నారు.

## స్వేరో సర్కిల్‌కు ప్రొజెక్టర్ల బహూకరణ



**కేశంపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త** విద్యుతోనే బంగారం లాంటి భవిష్యత్తు ఉంటుందని స్వేరో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లింగం తెలిపారు. కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో స్వేరో సర్కిల్ కు సోమవారం అంబేద్కర్ పే బ్యాంక్ టు ది సొసైటీ కార్యక్రమంలో భాగంగా స్వేరో సర్కిల్‌కు ప్రొజెక్టర్‌తోపాటు విద్యార్థులకు చదువుకునేందుకు కావలసిన నోట్ బుక్స్ పెన్నులు మార్కర్ ్స ప్యాడ్లు మరియు స్నాక్స్ అందివ్వడం జరిగిందని లింగం అన్నారు. ఈ సందర్భంగా స్వేరో సర్కిల్ సిబ్బంది విరాసత్ అమృత్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే మాలక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పేబ్యాంక్ సొసైటీ సభ్యులు సంతోష్ తోపాటు స్వేరో నెట్వర్క్ తెలంగాణరాష్ట్ర ఉపాధ్యక్షుడు మైలారం జగన్‌రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివకుమార్ కోశాధికారి మలేష్ కాకునూరు మండల కమాండర్ మల్లేష్ రమేష్ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ఇలా ప్రయాణం ఎలా?



గుంతల మయంగా మారిన రోడ్డు

**ధారూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త** చిన్న వర్షం పడితే చాలు రోడ్డంతా జలమయం అవుతుంది. ఈ రోడ్డు మీద నుంచి ప్రయాణం సాగించాలంటే ఆయా గ్రామాల ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని అసంపూర్తి వంతెన వద్ద నుంచి అంపల్లి చౌరస్తా వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని గతంలో చాలా సార్లు ఆయా గ్రామాల ప్రజలు వేడుకున్న అధికారులు అవేవి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రనిధులు స్పందించి మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించిన కాంగ్రెస్ నాయకులు

**గజ్వేల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లి ముట్టడిం చారు. ఈ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌లు మాట్లా డుతూ శాసనసభ ఎన్నికలు అయినప్పటి నుండి గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రజలకు అందుబాటులో ఉండడంలేదని, ప్రజలు అనేక ఇబ్బందులు గురవు తున్నా పట్టించుకోవడంలేదని వాపోయారు. నియో జకవర్గ వ్యాప్తంగా సుమారు వెయ్యిమంది లబ్ధిదా రులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పం పిణీ చేయలేకపోతున్నామని, శాసనసభ్యుడు స్పందించి దసరా పండుగ లోపు చెక్కులను పంచాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు తెలివి తక్కువ అజ్ఞానంతో మాట్లాడుతున్నారని, తెలం గాణలో కళ్యాణలక్ష్మి చెక్కులు కాంగ్రెస్ పార్టీ అధి ్కారంలోకి వచ్చినప్పటినుంచి పంచలేదని అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. దుబ్బాక, జనగామ ఎమ్మెల్యే లతో మాట్లాడి చెక్కులు వచ్చాయా లేదా తెలుసు కొని మాట్లాడాలని ప్రతాప్‌రెడ్డికి సూటి గా ప్రశ్నిం చారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి శాసనసభ్యులతో కలిసి సిద్దిపేట, దుబ్బాకల్లో చెక్కులు పంచినట్లు గుర్తు చేశారు.

ఇవన్నీ తెలుసుకోకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న ఆ నాయకునికి ప్రజలే బుద్ది చెబు తారని హెచ్చరించారు. మీకు కెసిఆర్‌తో మాట్లాడే దమ్ము ధైర్యం ఉంటే తక్షణమే కళ్యాణలక్ష్మి చెక్కులు పంచి గజ్వేల్‌లో మిగిలిపో యిన పనులు పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ప్రజాసమస్యలు పరి ష్కరించడంలో వైఫల్యం చెందారని కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి నక్క రాములు గౌడ్, వెంకట నర్సింహారెడ్డి, మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, సుకేందర్ రెడ్డి, మతీన్, కరుణాకర్‌రెడ్డి, వాహిద్, సుభాష్ చంద్రబోస్, గంగిశెట్టి రాజు, అజార్, రాజశేఖర్ రెడ్డి, బంగారురెడ్డి, బెజుగామ శివారెడ్డి, శివులు, నక్క రేగొండ, శ్రీనివాస్‌రెడ్డి, జహీర్, తాడేపల్లి శ్రీను, రమేష్‌గౌడ్, ఇక్బాల్, కొడకండ్ల బాలు, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### జెట్ ఎనేబుల్‌మెంట్ వర్క్‌షాప్

తెలంగాణ ప్రభుత్వంతో కలిసి స్మార్ట్ ఫ్రైట్ సెంటర్ ఇండి యాజెట్ ఎనేబుల్‌మెంట్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఇందులో మీడియా హెవీ డ్యూటీ ట్రక్ సరుకురవాణా రంగం జీరో ఎమిషన్ ట్రక్ స్వీకరణలో సవాళ్లు ఈ పర్యావరణ వ్యవస్థపై ముఖ్యమైన విషయాలు గురించి చర్చించడా నికి కీలకమైనవాటాదారులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెజెంటేషన్‌లుగ్రూప్‌వర్కింగ్ సెషన్‌లు ఉన్నాయి.

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**బెజ్జంకి, అక్టోబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి**

మద్యం మత్తులో యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో చోటు చేసుకుంది. తండ్రి ఫిర్యాదు వివరాల ప్రకారం బెజ్జంకి మండలం దాచారం గ్రామానికి చెందిన బొర్ర రాకేష్(20) పదవ తరగతి పూర్తి చేసి మధ్యలోనే చదువును ఆపేసి, వృత్తిరీత్యా చేపలు పడుతూ జీవనం సాగించేవాడని, రాత్రి మద్యం తాగి తన గదిలో వెంటిలేటర్‌కు చీరతో ఉరేసుకుని ఉండటంతో గమనించిన స్థానికులు కుటుంబీకులకు తెలిపి క్రిందికి దింపి చూడగా ఎలాంటి చటనం లేకపోవడంతో 108కు ఫోన్ చేసి సమాచారం అందించడంతో వచ్చిన సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందాడని తెలపాడని అనంతరం పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## రంజోల్ వాగులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**జహీరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రంజోల్ గ్రామ శివారులోని చక్రతివాగులో ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని గుర్తించినట్లు రూరల్ ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫ్రీజర్‌లో భద్రపర్చినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన వారు రూరల్ పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని కోరారు. గుర్తు తెలియని వ్యక్తిని ఎక్కడో చంపేసి మృతదేహాన్ని రంజోల్ వాగులో పడేసి ఉండొచ్చని ఎస్ఐ వరప్రసాద్ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.

## ఆర్టీసి బస్టాండులో గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు

**జహీరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్టీసి బస్టాండులో గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని కనుగొన్నట్లు ఎస్ఐ ఎం.కాశీనాథ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... ఆదివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో బస్టాండులో హైదరాబాద్ బస్సులు నిలిచే స్థలంలో గుర్తు తెలియని 5.4 ఫీట్ల ఎత్తు, ఎర్రని రంగు అంగీ, బ్లూరంగు ప్యాంటు ధరించిన యువకుడి మృతదేహం(30 నుంచి 35 సంవత్సరాలు) ఉన్నట్లు తెలిపారు. నల్లని మీసం, గడ్డం ఉండి తల వెంట్రుకలు సైతం నల్లగా ఉన్నట్లు, కుడి చేతికి కడెం ధరించి, అదే చేతిపై మంగళ ఎస్ అనే పచ్చబొట్టు ఉందన్నారు. తాగిన మైకంలో అనారోగ్య కారణాలతో చనిపోయినట్లు అనుమానిస్తున్నామన్నారు. మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి శవాన్ని ఆసుపత్రిలో భద్రపర్చినట్లు ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పాపన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మనస్థాపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాకలో సోమవారం జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం... కొడుపాక గ్రామానికి చెందిన బూసనెల్లి విఠల్(66) రెండేళ్ల నుంచి మద్యానికి బానిసై తరచూ తాగుతూ కుటుంబ సభ్యులతో గొడవపడుతూ ఉండేవాడన్నారు. ఆదివారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చి గొడవపడుతుండగా కుటుంబ సభ్యులు వద్దని నచ్చచెప్పారన్నారు. మనస్థాపానికి గురైన విఠల్ అర్ధరాత్రి పురుగుల మందు తాగడాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారన్నారు. మెరుగైన చికిత్స కోసం ఉస్మా నియా ఆసుపత్రికి రెఫర్ చేయగా ఉస్మానియాలో చికిత్స పొందుతూ సోమ వారం ఉదయం మృతి చెందాడు. మృతుడి కుమారుడు శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## అదుపుతప్పిన వాహనం.. వ్యక్తి మృతి

**పాపన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం అదుపుతప్పిన సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... కొత్తలింగాయిపల్లి గ్రామానికి చెందిన కోలుకురి సాయిలు(48) పాపన్నపేట నుంచి స్వగ్రామానికి ద్విచక్రవ వాహనంపై వెళుతున్నాడు. ద్విచక్ర వాహనం మల్లంపేట గ్రామ శివారులోని సంగయ్యగుండ్ల వద్ద అదుపు తప్పడంతో సాయిలు కింద పడిపోయాడు. ప్రమాదంలో సాయిలుకు బలమైన గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడన్నారు.

## నలుగురిపై డంక్ అండ్ డ్రైవ్ కేసు

**సిర్గాపూర్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. సోమవారం సిర్గాపూర్‌లోని శివాజీ విగ్రహం వద్ద అటుగా వెళుతున్న వాహనదారులకు మద్యం బ్రీతింగ్ చేశారు. నలుగురు వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుతున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రాంతాల్లో మద్యం సేవించినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటరామిడిరెడ్డి హెచ్చరించారు.

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** మండల పరిధి సంగాయపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రూ.25వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం గౌడ సంఘం నాయకులకు అందించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు తిరుపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గామాతను దర్శించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్

**అమీన్‌పూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త:** దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలను అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీపరిధిలోని వివిధ కాలనీల వాసులు పెద్దఎత్తున శ్రీదేవి నవరాత్రులు నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. అనంతరం వివిధ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్, నందారం రమేష్‌గౌడ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీల వాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**కొమురవెల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోసాన్‌పల్లి గ్రామానికి చెందిన గౌటె యాదగిరికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.24 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ లబ్దిదారునికి అందజేశారు. చెక్కును వెంటనే ఖాతాలో జమ చేసుకోవాల న్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరుకు సహకరించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ ర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం పర్శరాములు, గౌటె రవి, మారగోని రాజుగౌడ్, విరాట్‌బాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం

### తహశీల్దార్ గఫార్ మియా

**కొల్చారం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని కొల్చారం తహశీల్దార్ మహమ్మద్ గఫార్ మియా తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తహశీల్దార్ గఫార్ మియా మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియ నవంబర్ 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యనరకమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది అమరేశ్వరి, సాయిలు తదితరులు ఉన్నారు.

## మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం

**కొల్చారం, అక్టోబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని రైతు వేదికలో మిషన్ భగీరథ మెదక్ శాఖ వారి ఆధ్వర్యంలో చిలిపిచెడ్, కొల్చారం మండలాలకు చెందిన మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో భాగంగా మంచినీటి సరఫరా, పైప్ లైన్ లీకేజీ, మోటర్ రిపేర్, వాటర్ ట్యాంక్ పరిశుభ్రతలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపీడీవో కృష్ణవేణి, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## తపస్ నూతన కార్యవర్గం

**చిన్నశంకరంపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నట్లు తపస్ జిల్లా అధ్యక్షుడు ఎల్లం, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌లు తెలిపారు. మండల అధ్యక్షులుగా బక్కనగారి శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా బక్కోళ్ల మహేష్, కోశాధికారిగా ఈ నరేందర్, ఉపాధ్యక్షులుగా భాస్కర్‌రావు, ,ఎం లక్ష్మి, కిషన్, వెంకటేష్, కార్యదర్శులుగా నవిత, ఎస్ మంగరాణి, ప్రమోద్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండలాధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతామని తెలిపారు.

## ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

**గజ్వేల్, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి మయ మైందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్‌పాషా విమర్శించారు. సోమవారం గజ్వేల్‌పట్టణంలోని స్థానిక విలేకరులతో మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తమ మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారం వచ్చి పది నెలలు అవుతున్నా ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారంటీ లను నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. గ్రామాల్లో అవ్వ, తాతలకు పెంచుతామన్న పెన్షన్ పెంచలేదని, రుణమాఫీ పూర్తి చేస్తామని మాట ఇచ్చి మాట తప్పిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనార్టీ డిక్లరేషన్, బిసి డిక్లరేషన్లపై రాష్ట్ర ప్రజలు ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఏదిఏమైనా కాంగ్రెస్‌ప్రభుత్వం అబద్దపు ప్రచారాలతో గద్దెనెక్కిం దని, ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ఫార్మా బాధితులకు అండగా మహాపాదయాత్ర

**దుద్యాల, ప్రభాతవార్త, అక్టోబరు 07 :** దుద్యాల్ మండలంలోని లగచర్ల హకీంపేట్ పోలేపల్లి పులిచెర్లకుంట తండా ఈర్లపల్లి తండా రోటిబండ తండా గ్రామాలలో ఫార్మావిలేజ్‌ను ఏర్పాటు చేయలానుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రైతులకు సంపూర్ణ రుణమాఫీ జరిపి బ్యాంకుల్లో లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దుద్యాల మండలంలోని పోలేపల్లి రేణుక ఎల్లమ్మ మాత దేవాలయం నుంచి దుద్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వరకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిలతో కలిసి పాదయాత్ర చేయనున్నట్లు కొడంగల్ మాజీ శాసన సభ్యులు పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం పోలేపల్లి రేణుకాఎల్లమ్మ తల్లిదేవాలయం నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎల్లమ్మ చెరువుతో పాటు పట్టణంలోని ఆరెపల్లి చెరువుల వద్ద చేస్తున్న బతుకమ్మ ఏర్పాట్లను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆడే సందర్భంలో ఆడబిడ్డలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా రాత్రి సమయంలో బతుకమ్మ ఆడనున్న నేపథ్యంలో అక్కడ లైటింగ్‌తో పాటు క్లీనింగ్ చేయించాలన్నారు. చెరువులను సందర్శించిన వారిలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పున్న లావణ్యసది, మ్యాదరబోయిన వేణు, శ్రీనివాస్, ఏఈ పృద్వీరాజ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## వరిలో ఆకు చుట్టు పురుగు నివారణ చర్యలు పాటించాలి

**-మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి**

**మర్కుక్, అక్టోబరు 7 (ప్రభాతవార్త):** వరి పంటలో ఆకు చుట్టు పురుగు నివారణకు చర్యలు పాటించాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని నర్సన్నపేట, మర్కుక్ గ్రామాల్లో పలు వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొంగలి పురుగు వరి ఆకులను చుట్టుకొని దారాలతో వరి ఆకు అంచులను జోడిస్తాయని, దీనివల్ల ఆకులు గొట్టంలా ముడుచుకోగా లోపల తిని ఈనెల మధ్య భాగాన ఒక పొడవాటి తెల్లటి మరియు పారదర్శక చారలను సృష్టిస్తాయని తెలిపారు. కొన్నిసార్లు ఆకుల చివర నుండి మొదలు వరకు ముడుచుకొనిపోయి ఉంటాయని, ఈ పురుగు నివారణకు పొటాకు దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 20 ఎస్‌సి 0.4 ఎంఎల్ లేదా ఫ్లూబెండిమైడ్ 20 డబ్ల్యూడిజి 0.25 గ్రాములు లేదా ఫ్లూబెండిమైడ్ 48 ఎస్‌పి 0.1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 7 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువువద్ద సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను సోమవారం గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పరిశీలించారు. చెరువు కట్టపై విద్యుత్ స్తంభాల ఏర్పాటు, సానిటేషన్ పనులు తదితర పనులు చేపట్టారు. అనంతరం డంపింగ్‌యార్డులోని డిఆర్‌సిసి సెంటర్‌లో తడి, పొడి చెత్తను వేరుచేసే విధానాన్ని, వర్మికంపోస్టు షెడ్లను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు.

## టెండర్‌లను తొలగించి సొసైటీలకు నిధులు కేటాయించండి

**-జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పెండ్యాల ఐలయ్య**

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మత్స్యకారుల జీవనాధారమైన చేపల పెంపకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పెట్టడం వల్ల ఇప్పటి వరకు చెరువుల్లో చేపలు పోయలేక పోయిందని జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ పెండ్యాల ఐలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమ వారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వర్షాలు కురిసి ఎక్కువ రోజులు గడుస్తున్న నేపథ్యంలో చెరువులు కుంటలలో నీరు తగ్గిపోతుందని, టెండర్‌ల ప్రక్రియలో ఆలసత్వం జరుగుతున్న సందర్భంగా ప్రభుత్వం టెండర్‌లను తొలగించి సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న 372 సొసైటీలతో పాటు మహిళా సొసైటీలకు నిధులు కేటాయించాలని, ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని టెండర్లకు కేటాయించే నిధులను ప్రభు త్వం ద్వార సొసైటీలకు కేటాయించేందుకు కృషిచేయాలని వేడుకుంటు న్నారు. ఈ నిధులను సొసైటీలకు కేటాయించినట్లయితే చెరువులు, కుంటలు నిండిన వెంటనే తామే సకాలంలో చెరువుల విస్తీర్ణం ప్రకారం ఆయా ఖాతాలను నిధులు మళ్లించుకుని నాణ్యమైన చేపపిల్లలను తెచ్చుకుని పెంచుకుంటామన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల సొసైటీ అధ్యక్షులు, నాయకులు చొప్పరి శ్రీనివాస్, పొన్న బోయిన శ్రీనివాస్, యాదగిరి, రాజయ్య, రాజేశం, బిక్షపతి, అశోక్, రాజు, వనేష్, సంపత్, సుధాకర్, బాలయ్య, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## సిఎంవి ప్రకటనలు మాత్రమే.. ఆచరణ లేదు...

**-బిఆర్ఎస్‌వి నాయకుడు నవాజ్**

**గజ్వేల్, అక్టోబరు 7 (ప్రభాతవార్త):** విద్యార్థి వ్యవస్థను గాడిలో పెట్టానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణలో మాత్రం కనిపించడంలేదని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకుడు నవాజ్ పేర్కొన్నారు. సోమ వారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వివిధ కళాశాలల యాజమాన్యం విద్యార్థులకు టిసి, మెమోలు ఇవ్వడంలేదని, ఫీజురియంబర్స్ మెంట్ రావడంలేదు, మీరు సొంతంగా ఫీజు చెల్లిస్తే మీకు సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యం చెబుతుందన్నారు. దీంతో విద్యార్థులు ఫీజు చెల్లించలేక ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, విద్యా వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు రేవంత్‌రెడ్డి చెప్పడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో ఒకటిచెప్పి విద్యావ్యవస్థను గాలికి వదిలేస్తున్నారని, విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల ఫీజు రీయం బర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి నిరసనలు చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రాఫి, షార్ట్ ఫిల్మ్ ఫోటీలకు ఆహ్వానం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి**

పోలీస్ అమవీరుల సంస్మరణ దినోత్సవం ప్లాగ్‌డేను పురస్కరించుకుని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటో గ్రఫి, వీడియో గ్రాఫర్లకు షార్ట్ ఫిల్మ్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ ప్లాగ్‌డే ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, అక్టోబరు 7 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల సాయికిరణ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో రూ.43,500 చెక్కు మంజూరైంది. ఇట్టి చెక్కును మాజీ ఎంపిపి తండ పాండుగౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్‌లు బాధితునికి అందజేశారు.

వార్త VAARTHA CLASSIFIEDS

**డాక్యుమెంట్ పోయింది**
★ నేను అనగా సభావత్ గోపాల్ S/o. జగ్గు, ఇ.నం. 4-39 (గ్రా) మంతన్‌గౌరెల్లి, (మం) యాచారం, జిల్లా రంగారెడ్డి. బస్సులో మాల్ నుండి హైదరాబాద్ ప్రయాణిస్తుండగా డాక్యుమెంట్లు పోయినవి. T052701965 భూమి పాసుపుస్తకం పోయింది. ఎవరికైనా దొరికిన అందజేయగలరు ఫోన్: 798975935.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# కన్నుల పండువగా శ్రీదేవినవరాత్రి ఉత్సవాలు



దేవాలయంలో జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన ఎంపీడీఓ కుసుమ మాధురి

**ఆమనగల్లు, అక్టోబర్07, ప్రభాతవార్త:** దసరా పండగ పురస్కరించుకుని నిర్వహిస్తున్న దేవినవరాత్రి ఉత్సవాలు ఆమనగల్లు పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలు సోమవారం నాటికి ఐదవరోజుకు చేరుకున్నాయి.

**శ్రీకన్యకపరమ్వేరి ఆలయంలో..**

పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల సంధర్భంగా ఐదవంరోజు దుర్గామాత శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆల యంలో హోమం పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ది కమిటీ అధ్య క్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమంలో మెండెం చంద్రశేఖర్, గాదె శివకుమార్, కర్నాటి కృష్ణయ్యతోపాటు బి కుమాండ్ల పాండయ్య,బికుమాండ్ల రంగయ్యగుప్త, సావ ఎల కృష్ణయ్య, నటరాజ్ యాదయ్యగుప్త, పాపిశెట్టి రాము, బికుమాండ్ల శ్రీనివాస్, మంచు కొండ శేఖర్, మంచుకొండ జగదీశ్వర్, మంచుకొండ విష్ణు వర్దన్, కండె లింగ య్య, బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, కండె సుమన్, బిక మాండ్ల ప్రదీప్, విడి యాల ఆనంద్, బికుమాండ్ల సుధా కర్, కండె సాయి, మేడిశెట్టి శ్రీధర్, సామల శ్రీనివాస్, అర్థం లక్ష్మయ్య, నర్సింహ్మా ఉన్నారు.

**మార్కేండేయ దేవాలయంలో...** పట్టణ సమీపంలోని గుర్రంగుట్ట మార్కే ండేయ దేవాలయంలో దేవినవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. ఐదవరోజు అమ్మవారిని శ్రీమహాచండీ అవతారంలో అలంకరించి పూజలు నిర్వహించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కుసుమమాధురి ముఖ్యఅతిథులుగా పూజలకు హాజరుకాగా నిర్వహకులు ఆలయ మర్యా దలతో ఆమెను సన్మానించారు. ఉత్సవాల్లో అధ్యక్షుడు ఎంగలి బాల కృష్ణ, యాదగిరి, నిరంజన్, అప్పం శ్రీనివాస్, గాజుల సత్యనారాయణ, భీమనపల్లి దుర్గయ్య, ఎంగలి రమేశ్, మామాడిశెట్టి రవి, గాజుల శ్రీనివాస్, పాలాది శ్రీనివాస్, ఎంగలి రఘు, ఎంగలి ప్రసాద్, చెరుకు రవి, గుర్రం సురేష్, సిరందాసు జగదీశ్వర్, సిరందాసు నగేశ్, కేశవులు, ఎంగలి రమ్యశ్రీ, లీలావతి, పెంటమ్మ, సుజాత, స్వాతి, సువర్ణ ఉన్నారు.

### శ్రీగాయత్రీదేవాలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 7, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారు మహాంకాళి దేవి అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ నిర్వహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

### ఘనంగా పండారి కుటుంబ సభ్యులతో పూజలు



ఘనంగా పండారి కుటుంబ సభ్యులతో పూజలు,

**మొయినాబాద్,అక్టోబర్,07, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలో మేడిపల్లి గ్రామంలో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన భవాని మాతకు పండారీ కుటుంబసభ్యులతో ఘణంగా అమ్మవారికి 5వ రోజు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు, మొదటి రోజు శైలపుత్ర, రెండవరోజు బ్రహ్మ చారిణీ, ముడవరోజు చంద్రఘంట, నాల్గవరోజు కుష్మాండ, ఐదవరోజు స్కందమాత, అరవరోజు కాత్యాయని, ఎడవరోజు కాలరాత్రి, ఎనిమిదోవరోజు మహాగౌరి, చివరినాడు సిద్దరాత్రితో అమ్మవారికి పూర్తి చేస్తామన్నారు, ఇందులో భాగంగా నా యొక్క కటుంబసభ్యులతో స్కంద మాత పూజలు నిర్వహించామన్నారు.

### అన్నపూర్ణదేవి రూపంలో అమ్మవారు దర్శనం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శన మిచ్చా రు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ ఎఫ్‌సీ నగర్‌లోని శ్రీశివశంకరి వేద పీఠం (శ్రీశివశంకరిగోశాల)లో అమ్మవారికి నవరాత్రి ఉత్స వాల ను వైభవంగా నిర్వ హిస్తు న్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి దంపతులు విచ్చేసి అమ్మ వారికి కుంకుమార్చన పూజ చేశారు. పలువురు భక్తులు పాల్గొని అన్న పూర్ణదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొందని కౌన్సిలర్ సంగీత ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.

### దుర్గామాతకు పూజ..అన్నప్రసాద వితరణ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు దుర్గామత మండపాలను చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సందర్శించారు. దుర్గామాతను దర్శించుకొని ప్రతే ్యక పూజలు చేయగా నిర్వహకులు ఆమెకు శాలువాతో సన్మానం చేశారు. ఎదులా బాద్‌లో జైదుర్గాభవాని యూత్ మండపంలో ఆమె దుర్గామతను దర్శించు కొని పూజలు చేయగా నిర్వహకులు యుగంధర్ సన్మానించారు. విధ్యా సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఘట్‌కేసర్ జడ్పీబాలికల ఉన్నత పాఠశాల వద్ద దుర్గాభవాని యూత్ అమ్మవారిని దర్శించుకోగా సన్మానించారు. కెవిల్ ఆర్‌నగర్‌లో దుర్గామాతను ఆమె దర్శించుకుని పల్లకి, దాండియాలో పాల్గొ న్నారు. గురుకుల్ మైదానంలో నిర్వహించిన దాండియా వేడుకల్లో చైర్ పర్సన్ పావని పాల్గొని దాండియా ఆడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల నరేశ్‌యాదవ్, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరు బోతు నాగరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నిర్వహకులు శివప్రదీప్‌రెడ్డి, విక్రాంత్‌రెడ్డి, రాజేందర్, యుగంధర్ పాల్గొన్నారు.

### ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

**షాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి మండపాలు విద్యుత్‌కాంతులతో అలంకరించారు. 5వ రోజు శ్రీమహాచండి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు.



దేవాలయ ఆవరణలో అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్

## అన్నదానం మహాదానం

**షాద్ నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 07) :** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవా లయం ఆవరణలో దేవి నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం మహాదానమని అన్నారు. నవరాత్రులను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బండారి రమేష్, కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం సిగ్గుచేటు

**గజ్వేల్, అక్టోబరు 7 (ప్రభాతవార్త):**

గజ్వేల్ కాంగ్రెస్ పార్టీలో బలమైన రెండు గ్రూపులు ఉన్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి పోవ డానికి అత్యుత్సాహంతో గజ్వేల్ పట్టణంలో చిల్లర నాయకులు చిల్లర పనులు చేస్తున్నారని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ నాయ కులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించ డం సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్‌రావు గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అందులో ఒక్క శాతం సైతం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తదా అని విమర్శిం చారు. క్యాంపు కార్యాలయం ముట్టడిని పూర్తిగా ఖండిస్తున్నామని, చేతగాని దద్దమ్మల్లా చిల్లర రాజ కీయాలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలు, సెటిల్మెంట్లకు పోలీస్ స్టేషన్ దగ్గర, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఎక్కడ చూసినా వారే ఉన్నారని, అభివృద్ధిని పక్కనబెట్టి అవినీతికి ఎగబడుతున్నారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అధికారులతో పాటు ఇంచార్జ్ మంత్రి ఇవ్వాల్సి వుండగా వారి ప్రభుత్వమే ఉందని మరిచి మాజీ సిఎం కెసిఆర్‌పై అబాండం మోపుతున్నారన్నారు. అధికారులకు చేతనైతే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను వెంటనే పంచాలని డిమాండ్‌చేశారు. చేతగాకపోతే కెసిఆర్‌కు అప్పజెప్తే 24 గంటల్లో లబ్ధిదారులకు డోర్ డెలివరీ చేసి అందిస్తామన్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు అధికారులు చెక్కులు లబ్ధిదారులకు ఇవ్వ కుంటే బుధవారం ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు. గతంలో మాజీ సిఎం కెసిఆర్ అభివృద్ధికి 170 కోట్ల నిధులు విడుదలచేస్తే వాటిని ఇక్కడి నుంచి మళ్లించారని, దమ్ముంటే ఆ నిధులను గజ్వేల్ అభివృద్ధిపనులకు వినియోగించా లన్నారు.రెండుమూడు నెలల నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి 170 కోట్ల నిధుల విషయాన్ని తెలి పినా లాభంలేకపోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున లబ్ధిదారులకు ఇబ్బంది కలగ కుండా చెక్కులను పంచాలని డిమాండ్ చేశారు.

**పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు...**

గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యాన్ని కాంగ్రెస్ నాయకులు ముట్టడించి లోపలికి ప్రవేశించి అందులో ఉన్న కొన్ని ఫైళ్లు మాయం చేశారని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ వంటేరు ప్రతాప్‌రెడ్డి సోమవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు చేశారు. ఇలాంటి చిల్లర కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు బెండె మధు, గజ్వేల్ మాజీ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, రాష్ట్ర నాయకులు ఖాజా విరా సత్ అలీ, ఊడెం కృష్ణారెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్‌రెడ్డి, కనకయ్య, అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల చందు, మద్ది రాజిరెడ్డి, ఆంజ నేయులు, రఘుపతిరెడ్డి, ఉమర్, అహ్మద్,హన్మంతరెడ్డి, పాల రమేష్‌గౌడ్, నిజామొద్దీన్, మిట్టు పాల్గొన్నారు.

### జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా..

**షాబాద్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేస్తానని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నియమితులైన ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగా రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా నియమితులైన సందర్భంగా ఆయన నివాసంలో మండల పార్టీ నాయకులు ఆయనను శాలువాలు, పూల మాలలతో ఘనంగాసన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాటా డుతూ.... సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల సహ కారంతో రంగారెడ్డి జిల్లాలో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాల స్థానం లో నూతన భవనాలను ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ మండల అధ్య క్షులు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, వెంకటరెడ్డి, అశోక్, మాజీ సర్పంచులు ఖాజ మియాపటేల్, జనార్ధన గౌడ్, రవీందర్‌నాయక్, ఆంజనేయులు, నాయకులు చేవెళ్ల స్వామి, హరి కిషన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మాధవరెడ్డి, రాజేందర్‌రెడ్డి, గౌరీశ్వర్, రాఘవేందర్, మాణిక్యం, జానీ, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.


### పార్టీలకతీతంగా రైతులు సంఘటితం కావాలి



మాట్లాడుతున్న మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి

**షాబాద్,అక్టోబర్ 7, ప్రభాతవార్త :** రైతులు పార్టీలకతీతంగా సంఘటితమై సమస్యలను పరిష్కరించుకుందామని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం లో రైతు వేధికలలో రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల ్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మండల రైతులు పార్టీ లకతీతంగా సమావేశమై సమస్యలను పరిష్కరించు కుందా మన్నా రు. విద్యుత్, రెవెన్యూ సమస్యలపై దృష్టిసారించాలన్నారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, మండల కార్య దర్శికృష్ణ, నాయకులు చంద్రయ్యగౌడ్, నర్సింహ్మారెడ్డి, ఒగ్గు మల్లయ్య, కృష్ణ, వీరేశం, రైతులు పాల్గొన్నారు.

### ఆడపడుచులూ.. పట్టు చీర.. ఆదుకోండి మనసారా



మహిళలకు పట్టుచీరలు అందజేస్తున్న ప్రవీణ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 07) :** ఆడపడుచులకు పట్టుచీరలు అందాన్ని ఇస్తాయని, సోదర భావంతో ఎవరైనా చీర పెడితే ఆ హృదయాలు ఎంతో ఆనందిస్తాయి.. ప్రస్తుతం ఆ ఆనందాన్ని మహిళ లకు అందజేయడమే కాదు వార్డు వేదికగా కాంగ్రెస్ యువనేత కొప్పునూరు ప్రవీణ్ దసరా పండగ కానుకగా మహిళలకు పట్టు చీరలు అందించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ప్రవీణ్ అందరి దృష్టిని ఆకర్షించేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శరన్నవరాత్రి ఉత్సవాలతోపాటు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నారు. ఇదే వార్డులో పుట్టిన ప్రవీణ్ తన వార్డు ప్రజలకు ఏదైనాచేయాలనే ఉద్దేశంతో. అదేవిధంగా ఈనెల 8వ తేదీన అన్నదానం, 10వ తేదీన సద్దుల బతుకమ్మ, 12వ తేదీన లక్కీ డ్రా ద్వారా 25 మంది మహిళలకు అమ్మవారి వెండి ప్రతిమలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ఇవ్వనున్నట్లు వివరించారు.

### యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై బి. వెంకటేశ్,ఎక్సజ్ సీఐ బద్యనాథ్‌చౌహాన్

**ఆమనగల్లు, అక్టోబర్07, ప్రభాతవార్త:** క్రమశిక్షణ, ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, క్రీడలతో విశ్వవ్యాప్తంగా కీరి ప్రతిష్టతలు పెంపొందించుకోవచ్చని ఆమనగల్లు ఎస్సై బి. వెంకటేశ్, ఎక్సజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్‌చౌహాన్ అన్నారు. చదువుతోపాటు యువత క్రీడరంగంపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ప్రతిభపాటవాల ప్రదర్శనతో ఉపాధి మార్గాలు సైతం పొందవచ్చని వారు అన్నారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద క్రీడా మైదానంలో సోమ వారం ఆమనగల్లు ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలు ప్రారంభ మయ్యాయి. ఎస్సై బి. వెంకటేశ్, బద్యనాథ్‌చౌహాన్, ప్రముఖ సామా జిక కార్యకర్త పాపిశెట్టి రాము ముఖ్య అతిథులుగా విచ్చేసి పోటీలను ప్రారం భించారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతి థులు మాట్లాడుతూ ఇండోర్, అవుట్ డోర్ క్రీడారంగంలో భారత ఖ్యాతి విశ్వ వ్యాప్తం అయిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎందరో క్రీడాకారులు తమ ప్రదర్శనలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని, వారిని ఆదర్శంగా తీసుకుని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు కూడా తమ ప్రతిభ పాటవాలను చాటాలన్నారు. క్రీడలను స్నేహపూర్వక వాతావరణంతోనే ఆశ్వీదించాలని అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వహకులు టిల్లుయాదవ్, కొమ్ము ప్రసాద్, సూర్య, సైదులు, గణేశ్, నరేశ్, అశోక్, గోపి, ఒగ్గు మహేశ్, కృష్ణానాయక్, దేవేందర్, భాస్కర్, మల్లేశ్, రాజు ఉన్నారు.

## నీటినాణ్యతపై ముగిసిన శిక్షణ శిబిరం



అమనగల్లులో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న అధికారులు

**ఆమనగల్లు, అక్టోబర్07, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల పరిధిలోని రాంనంతల గేటు సమీపంలో గల రైతు వేదికలో పంచాయతీ త్రాగునీటి సరఫరా సిబ్బందికి నిర్వహించిన నీటి నాణ్యత అవగాహన శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. సరఫరాలో అవలంభించవలసిన పద్ద తులు, మెలుకువలపై వారికి వాటర్ గ్రిడ్ అధికారులు అవగాహన కల్పి ంచారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలోని పంచాయతీల నీటి సరఫరా సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు. పైప్‌లైన్‌లు మరమ్మతులకు గురైతే తీసుకోవలసిన పద్దతులను వివరించారు. నీటి కాలుష్యం కాకుండా చర్యలను వారు శిక్షణలో వివరించారు. ముగింపు సంధర్భంగా శిక్షణకు హాజరైన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఈ ఈలు రామకృష్ణ, ఎంపీడీఓ కుసుమ మాధురి, సందీప్‌కుమార్, వాగ్దేవి, శరత్, శ్రావ్య, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పరిగి షి టిం ఆధ్వర్యంలో అన్నదానం

**పరిగి అక్టోబరు7,ప్రభాతవార్త :** పరిగి బస్‌స్టాండ్ ఆవరణలో షీ టిం ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,పరిగి డిఎస్పీ కరుణాసాగర్ రెడ్డి ఆదేశాల మేరకు షీ టిం పరిగి సబ్ డివిజన్ ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భ ంగా మహిళల భద్రత,రక్షణ,ఓటిపి మోసాలు,సైబర్ నేరాల గురించి వివరించి,అత్యవసర సమయంలో డయల్ 100,1930 నెంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, విద్యార్థులు సెల్‌ఫోన్‌ల వాడకం తగ్గించి ,చెడు వ్యసనాల భారిన పడకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలను,ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు.డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటయ్య, కంట్రోలర్ ఎల్లయ్య,షీ టిం సభ్యులు మనీషా, శోభా రాణి, ప్రయాణీకులు,పాల్గొన్నారు.



కార్యకర్తను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

## కార్యకర్తలకు అండగా ఉంటా

**చౌడాపూర్ అక్టోబరు7,ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల కేంద్రంలో సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పర్యటించి,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంట ామని,ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేయాలని ,కార్యకర్తలకు భరోసా కల్పిస్తానని మహేష్ రెడ్డి తెలిపారు.మండల పరిధిలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించి,పూజలు చేశారు. అనంతరం చౌడపూర్ గ్రామ సీనియర్ కార్యకర్త చెవ్వ రమేష్,తల్లి మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి రాందాస్ నాయక్,నాయకులు పీరంపల్లి రాజు,మఠం రాజశేఖర్,శివ కుమార్,పాల నర్సిములు, పెంటయ్య, రాములు,కృష్ణయ్య, అశోక్, దాసు,శీను, ప్రభు,ఆంజేయులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### జంతు జన నియంత్రణ పకడ్బందీగా నిర్వహించాలి -సిడిఎంఎ గౌతమ్ ఐఎఎస్



పరిగిలో పురపాలక కార్యాలయాన్ని సందర్శిస్తున్న అధికారులు

**పరిగి అక్టోబరు7,ప్రభాతవార్త :** పరిగి పురపాలక కార్యాలయాన్ని సిడిఎంఎ గౌతమ్ ఐఎస్,జిలా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆకస్మికతనిఖీ చేశారు. మున్సిపాలిటీలోని జంతు జన నియంత్రణ కేంద్రాన్ని సందర్శించి, వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.పరిగి మున్సిపాలిటీలోని పారిశుధ్యం సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని, డంపింగ్ యార్డు, జిపిఎసన ఆటో ట్యారింగ్,భువన అప్డేట్ అంశాల గురించి అధికారులకు పలు సూచలన ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు డిఈఈ రాకేష్,మేనేజర్ నరేష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,సంపత్ కుమార్,దశరథం,భీమన్న,మోప్మా సిబ్బంది,పురపాలక సిబ్బంది పాల్గొన్నారు

### రోడ్డు విస్తరణ పనులు న్యాయంగా చేయాలి



రోడ్డు విస్తరణ పనులు న్యాయంగా చేయాలని ప్రజావాణిలో వినతిపత్రం అందజేస్తున్న కో ఆప్షన్ సభ్యులు ఆదం షఫీక్

**కీసర,అక్టోబరు7,ప్రభాతవార్త:** రోడ్డు విస్తరణ పనులు న్యాయంగా చేయాలని నాగారం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఆదం షఫీక్ అన్నారు.సోమవారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్లాట్ల యజమానులు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రాంపల్లి నుండి ఘట్‌కేసర్ వైపు వెళ్లే ప్రధాన దారిలో రోడ్డు విస్తరణ పనులకు ఇటీవల మార్కింగ్ వేయడం జరిగింద న్నారు.కాగా ఈ మార్కింగ్‌లో తీవ్ర అవకతవకలు జరిగాయని అన్నారు. దక్షిణం వైపు ఉన్న ప్లాట్‌లలో అధిక భాగం మార్కింగ్ వేయడం,ఉత్తరం వైపు ఉన్న ప్లాట్‌లలో ఏ మాత్రము మార్పులు లేక పోవడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కింగ్‌ను న్యాయబద్దంగా చేయాలని కోరారు.

### గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలి

**కీసర,అక్టోబరు7,ప్రభాతవార్త:** గొల్లకురుమలు ఆర్దికంగా ఎదగాలని మేడ్చల్ జిల్లా రూరల్ గొర్ల కాపరుల సెల్ కన్వీనర్ చీర సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని గోదుమకుంట గ్రామంలో గొల్ల కురు మల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలు రాజకీయంగా కూడ ఎదగాలని కోరారు. గొల్ల కురుమల రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగళ్ల మహేష్,జిల్లా ఓబిసి అధ్య క్షులు మహేందర్ యాదవ్,మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఓబిసి మోర్చ గొర్ల కాపరుల సెల్ రాష్ట్రకో కన్వీనర్ గొంగళ్ల రాజా రమేష్, జిల్లా ఇంచార్జి గుండ్ల ఆంజనేయులు,మండల బిజేపి ప్రధాన కార్యదర్శి కోల బాల రాజు,నాయకులు సామల సంతోష్‌రెడ్డి, పవన్‌గౌడ్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, సామల హరీష్‌రెడ్డి,చీర బాలేష్,సోమని ప్రసాద్,వంగేటి ముత్యంరెడ్డి,కర్రె శ్రీశైలం,బండి మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

### భక్తులు జలప్రసాదాన్ని సద్వినియోగం చేసుకోవాలి




జలప్రసాదాన్ని ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ

**కీసర,అక్టోబరు7,ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి దేవస్ధానానికి విచ్చేసే భక్తులు జల ప్రసాదాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ కోరారు.సోమవారం ఆలయ ప్రాంగణంలో దివిస్ లేబరిటరీ యాజమాన్యం 32 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రెండు జల ప్రసాద వితరణ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పు శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకునే వేల మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారని వారికి దివిస్ యాజమాన్యం జలప్రసాదాన్ని పంపిణీ చేయడం భగవంతుడు కల్పించిన అదృష్టమన్నారు.ఆలయ ఈఓ మాట్లా డుతూ శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్ధానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దాత దివిస్ సిఎండి దివి మురళీక్రిష్ణ సహకారం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండర్ మెంబర్లు తటాకం నారాయణ శర్మ,దివిస్ అధికారులు లైసెన్ ఆధికారి కిషోర్‌కుమార్, శ్రీనివాసులు, సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

### సీసీ కెమెరాల మరమ్మత్తు పనులను పరిశీలించిన కౌన్సిలర్



సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న హరిప్రసాద్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 7, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ సంస్కతి టౌన్‌షిప్‌లో సీసీ కెమెరాల మరమ్మత్తుపనులు పూర్తయి వాడుకలోకి వచ్చినట్లు మున్సిపల్ కౌన్సిలర్, టౌన్‌షిప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.హరిప్రసాద్ రావు తెలిపారు. టౌన్‌షిప్‌లోని ఆయా బ్లాకుల్లో సీసీ కెమెరాల పనితీరును సోమవారం పరిశీలన చేశారు. గత కొంత కాలంగా టౌన్‌షిప్‌లో సీసీ కెమెరాల పనితీరు అస్తవ్యస్థంగా మారడంతో గత మూడు నెలల నుండి సీసీకెమెరాలు పనిచేసే విధంగా మరమ్మత్తు పనులు చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణను ఏ1 బ్లాక్ నుండి డీ 1 బ్లాక్‌కు తరలించినట్లు తెలిపారు. టౌన్‌షిప్‌లోని అన్ని బ్లాక్‌ల్లో సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని వాటిపై పర్యవేక్షణ సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారని కౌన్సిలర్ తెలిపారు.

### రామేశ్వరంలో ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక పూజలు



రామేశ్వరం దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 07) :** ఫరూఖ్‌నగర్ మండలం రామేశ ్వరంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వాహనానికి పూజలు చేయించారు. ఎమ్మెల్యే దేవాల యానికి రావడంతో స్థానిక నాయ కులు, పలువురు పురోహితులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనం తరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం చేయించారు.

### చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**ములుగు, అక్టోబరు 7 (ప్రభాతవార్త):** రెండు నెలలుగా దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని ములుగు పోలీసులు పట్టుకున్నారు. గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... ములుగు మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాలకు చెందిన పెద్దుల కనకయ్య రెండునెలలుగా వాగునూతి, క్షీరసాగర్, బహిలంపూర్ గ్రామాల్లో దొంగతనా లకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో వంటిమామిడి రాజీవ్‌రహ దారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపిచన కనకయ్యను అదుపు లోకి తీసుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడిన విషయం ఒప్పుకున్నాడు. దీంతో అతని వద్ద రూ.లక్షా 17వేల నగదు, 2 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం చేసుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.